# కొంపల్లిలో అభివృద్ధికి నోచుకోని ఈద్-గా స్థలం





- **దుర్వాసనతో ఈద్-గా పరిసర ప్రాంతం.**
- **పట్టించుకొనే నాధుడే కరువు.**
- **ప్రభుత్వాలు మరీనా తీరని సమస్య.**
- **వాటర్ టాంకర్ తో నీటి సరఫరా.**

**కొంపల్లి.మార్చ్-21( సిరి న్యూస్).**

కొంపల్లిలోని మైనార్టీ సోదరులకు రంజాన్– బక్రీద్ పండుగలు వస్తే నమాజు చేసుకోవడానికి ఒక్క పెద్ద సమస్యగ మారింది.పవిత్రమాసం 41 రోజులు దీక్షలు చేసి నమాజు చేసుకొని దైవుడిని తలుచుకోవడానికి మురికి,దుర్వాసన,మధ్య పండుగను జరుపుకోవాల్సి వస్తుందని వారి ద్రిగ్రాంతిని వ్యక్తం చేసారు.గత 30 సంవత్సరాల నుండి నాడు దూలపల్లి మరియు కొంపల్లి గ్రామాలు ఒక్కటిగా ఉన్నపటినుండి నాటి అధి కారులకు,నాయకులకు సంఘం పెద్దలు ఎన్నిసార్లు సమస్యలపై మొరపెట్టుకున్నా యధా...తధా.... మహా ప్రధా...అన్నటుగా కాలయాపన చేస్తున్నారని అన్నారు.గత ఐదు సంవత్సరాల కాలం ముందు అప్పుడు కొంపల్లి గ్రామా పంచాయతీగా ఉన్నప్పటి నుండి మున్సిపాలిటీగా మరీనా తరువాత కూడా కొంపల్లిలో ఈద్–గా స్థలం అభివృద్ధికి నోచుకోవడం లేదు.

**స్థానిక అధికారుల చూపు కనుమరుగు**

ప్రతి సంవత్సరం రంజాన్– బక్రీద్ పండుగలు వస్తే అధికారుల చుట్టూ తిరుగుతూ అక్కడ నెలకొన్న సమస్యలపై వినపించుకున్న వారు చేసే పని వారు చేస్తున్నారు.గత ప్రభుత్వంలో మున్సిపాలిటీగ ఉన్నప్పుడు అప్పటి మున్సిపాలిటీ కమిషనర్ లు 5 మంది మారినప్పటికీ ఈద్–గ వైపు కన్నెత్తి చూడలేరు.వేల కోట్ల నిధులతో కొంపల్లిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పినప్పటికీ ఈద్–గా అభివృద్ధికి ఎందుకు చూడటం లేదని మైనార్టీ సోదరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సుమారుగా 600 కుటుంబాలు ఉన్న మైనార్టీ కుటుంబాలలో ప్రతి సంవత్సరం 5 నుండి 6 వేల మంది మైనార్టీ సోదరులు నమాజులో పాల్గొంటారని సంఘం సభ్యులు అన్నారు.

**నిధులు మంజూరు చేయండి.....**

ఈద్–గా స్థలం ప్రస్తుతం ఊర చెరువు అనుకోని ఉన్నందున భారీ వర్షాలకు చెరువు పూర్తిగా నిండిపోవడంతో ఈద్–గా స్థలం పూర్తిగా నిట్టిమట్టం అవుతుందని దానికి గాను ఈద్–గా స్థలంలో 5 నుండి 6 ఫీట్ల ఎత్తుతో మట్టితో చదును చేసి చుట్టూ ప్రహరీ నిర్మించాలని దానికి గాను ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలనీ కోరారు.అదే విధంగా పక్కనే ఉన్న కాల్వపై సి.సి.వేసి మూసివేయాలని స్థానికంగా ఉన్న బోరు మరమ్మతులు చేసి ట్యాంకు కట్టి నీటి నిల్వతో పాటు మరుగుదోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని మైనార్టీ సోదరులు అధికారులను కోరారు.పక్కనే పందులు స్వేరవిహారం చేయడంతో నమాజ్ చేసుకునే సమయంలో దుర్వాసన రావడంతో నానా ఇబ్బందులు ఎదురు కుంటున్నామని వాపో యారు.స్థానిక నాయకులు అధికారులు చర్యలు తీసుకొని రానున్న బక్రీద్–రంజాన్ పండుగల వరకు పవిత్ర రంజాన్ మాసాన్ని ప్రతీకగా చేసుకొనుటకు ఈద్–గ ని అందుబా టులోకి తీసుకువచ్చి హిందూ ముస్లిం భాయి భాయి అన్నటుగా అందరం ఉండాలని కొంపల్లి పట్టణ ప్రజలకు నాయకులకూ ప్రజలకు సంఘం పెద్దలు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.





# కుత్బుల్లాపూర్ లోని అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేదకు సంక్షేమ పథకాలు






- **మాజీ కార్పొరేటర్ జగన్ డివిజన్**
- **అధ్యక్షులు రుద్రా అశోక్ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి (సిరి న్యూస్) మార్చ్ 21**

131 కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన దాదాపు 16 మంది లబ్ధిదారులకు సుమారు 6 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల కార్యక్రమం లో జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్ డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్ష, నాయకుల చేతులమీదుగా పంపిణీ చేశారు.126 జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన 13 మంది లబ్ధిదారులకు సుమారు రూ.4,39,500/- 127 రంగారెడ్డి నగర్ డివిజన్..రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన 3 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1,25,500/- విలువ గల చెక్కులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్, కార్తీక్ గౌడ్, బాలు నేత, ఎర్వ సాయి కిరణ్, శ్రీను లు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ లోని అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే నాయకులు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లక్ష్యం గత పన్నండేళ్ళ కాలంలో కోట్లాది రూపాయల నిధులతో ప్రజలకు ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ కార్తీక్ రెడ్డి బాలు నేత ఎర్ర సాయి కిరణ్ శ్రీను నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల విలేజ్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న





- **కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి (సిరిన్యూస్)మార్చ్ 21**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడిమెట్ల విలేజ్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా. వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు ఆలయంలో ఉన్నటువంటి పరమశివుడు ఆంజనేయ స్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర కాలనీలో ఘనంగా రంజాన్ పండుగ



**కొంపల్లి,మార్చ్-21(సిరి న్యూస్).**

రంజాన్ పవిత్ర పండుగను పురస్కరించుకొని కొంపల్లి సర్కిల్–ఉమా మహేశ్వర కాలనిలో అక్కడి మైనార్టీ సోదరులు ఈద్–గ వద్ద నమాజు చేసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కాలనిలో ఈద్–గ స్థలం మరమత్తు చేసి ఈద్–గ నిర్మించాలని దానికి గాను అధికారులు నాయకులు పరిశీలించాలని కోరారు.మైనార్టీల పండుగలు బక్రీద్–రంజాన్ పండుగలు జరుపుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుందని అన్నారు.సుమారు 2000 మంది ప్రతి పండుగ జరుపుకుంటున్నారని అన్నారు.ఈ రంజాన్ పండుగలో కాలనీ వాసులు షేక్ రియాజ్.చంద్రకాంత్.జంజీర్ భాయి.మహ్మద్ అలీ.అబ్దుల్ అలీ.చాంద్ పాషా.ఇంౖజెల్ ఖాన్.కాలనీ వాసులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## కొంపల్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ ఖదీర్ కు మాతృయోగం

**కొంపల్లి.మార్చ్-21(సిరి న్యూస్).**

కొంపల్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ ఖదీర్ తల్లి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం నాడు కొంపల్లిలోని తన నివాసంలో కనుమూశారు.సమాచారం తెలుసుకున్నస్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళ్లు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.ఖదీర్ తల్లి మరణం కుటుంబానికి తీరని లోటని సంగిభావం తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి (సిరిన్యూస్)మార్చి 21**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలలో ముస్లిం మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పవిత్ర ఈద్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సహోదర భావం ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## ఇసుక ఫిల్టర్ ల పై పోలీసుల దాడులు



**తూప్రాన్ మార్చ్ 21 సిరి న్యూస్**

తూప్రాన్ మండల పరిధిలోని కిష్టాపూర్ గౌడిగూడెం శివార్లలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో శనివారం రోజు పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించాగ కిష్టాపూర్ శివార్లలో 2 ట్రాక్టర్లు గౌడిగూడెం శివార్లలో ఒక్క హిటాచి ట్రాక్టర్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టు పడగా నిలువ చేసిన ఫిల్టర్ ఇసుక దంపును గుర్తించి దానిపై రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి సీజ్ చేయడం జరిగిందని పట్టుబడిన వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎవరైనా అక్రమ ఇసుక ఫిల్టర్లు నిర్వహించిన ఇసుక రవాణా చేసినట్లయితే ప్రజలు సమాచారం ఇవ్వాలని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు కోరారు

